RNI-TELTEL/2017/72695

28 జనవరి 2023

శుభ
# తెలంగాణ

శనివారం | మేడ్చల్
సంపుటి : 5, సంచిక :327

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మరో 2391 పోస్టుల భర్తీకి ఆమోదం.. త్వరత్వరగా నియామక ప్రక్రియ




**హైదరాబాద్(శుభతెలంగాణ):** రాష్ట్రంలో మరో 2391 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ ఉద్యోగాల భర్తీని టీఎస్‌పీఎస్సీ, గురుకుల విద్యాలయాల నియామక సంస్థల ద్వారా చేపట్టనున్నారు. ఆయా పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతులిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ గురుకులాల్లో 153 జూనియర్ అసిస్టెంట్లు, 417 జూనియర్ లెక్చరర్లు, గురుకులాల్లో 87 టీజీటీ పోస్టులు, సమాచార-పౌరసంబంధాల శాఖలో 166 పోస్టులు, బీసి గురుకులాల్లో 1499 పోస్టులు, 480 డిగ్రీ కళాశాల లెక్చరర్ల పోస్టులు, 185 జూనియర్ కాలేజీ లెర్చరర్లు, 235 పీజీటి, 324 టిజిటి, బీసి గురుకులాల్లో 63 స్టాఫ్ నర్సు

వివరాలు 2లో..

## హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్.. భారీగా పొగమంచు కురిసే అవకాశం



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో చలి పంజా విసరుతోంది. హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. సుమారు 11 డిగ్రీల

వివరాలు 2లో..

## డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం



- ఎన్డీపీఎస్ చట్టం అమలులో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం
- మూడేండ్లలో 89,718 కిలోల గంజాయి.. 711 కిలోల డ్రగ్స్ స్వాధీనం
- డీజీపీ అంజనీకుమార్ వెల్లడి
- నార్కోటిక్ అధికారులకు ఒక రోజు శిక్షణ

వివరాలు 2లో..

## కేంద్ర ప్రభుత్వానికి రైతులంటే మజాకా?

### ఏడాదిగా రోడ్డుపై ధర్నాచేస్తే వాళ్లకు దక్కింది ఏమిటి?.. కేంద్రం ఇచ్చిన భరోసా ఏంది?

**మన దగ్గర వనరులున్నా చిత్తశుద్ధి కలిగిన పాలకులు లేరు. ప్రస్తుతం దేశంలో 'సోషలైజేషన్ ఆఫ్ ద లాసెస్.. ప్రైవేటైజేషన్ ఆఫ్ ద ప్రాఫిట్స్' పద్ధతి నడుస్తున్నది. నష్టాలు వస్తే ఆ భారాన్ని ధరల పెంపు రూపంలో ప్రజలపై వేసి, వారి జేబులకు చిల్లు పెడుతున్నారు. లాభాలొచ్చే సంస్థలను మాత్రం తమ కార్పొరేట్ మిత్రులకు అమ్మేస్తున్నారు. ఇలాంటి విష వలయం నుంచి దేశాన్ని రక్షించాల్సిన అవసరం ఉన్నది.**

మన దేశంలో బ్రహ్మండంగా భూమి ఉన్నది, నదుల్లో కావాల్సినన్ని నీళ్లున్నాయి. మంచి సూర్యరశ్మి వస్తున్నది. అద్భుతమైన మానవ వనరులున్నాయి. అయినా రైతులు ఎందుకు ఏడుస్తున్నారు? ఎందుకు ధర్నాలు చేస్తున్నారు? వారికి ఎందుకు మద్దతు ధర దక్కడం లేదు? పండించిన పంటను అమ్మడానికి ఎందుకు కష్టపడాల్సి వస్తున్నది? ఈ సమస్యలకు 75 ఏండ్లుగా సమాధానం దొరకడం లేదు. ఇవన్నీ మనం చూస్తూ ఉండిపోదామా? కొట్లాడుదామా?

- దేశప్రజలు, పేదలంటే ఇంత హేళనా?
- ఇలాంటి పాలన పూర్తిగా మారిపోవాలి
- అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్
- ఇక రైతులే ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలి
- నదీజలాలు సముద్రంలోకి వృథాగా పోవద్దు
- అవి పంటపొలాలకు, ఇంటింటికీ రావాలె
- 75 వసంతాలు గడిచినా దేశంలో ఇంకా తాగు, సాగునీళ్లు, కరెంటుకు కరువెందుకు?
- పరివర్తన రావాలి.. అందుకే బీఆర్ఎస్ పార్టీ
- మాది ధన్ కీ బాత్ కాదు.. మన్ కీ బాత్
- మహాన్ భారత్ నిర్మిద్దాం: సీఎం కేసీఆర్




**హైదరాబాద్(శుభతెలంగాణ):** 'తాగునీళ్లివ్వరు, కరెంటివ్వరు. సాగునీరివ్వరు. మరేమిస్తారంటే ఉపన్యాసాలు ఇస్తారు. ఇంకా దేశ రాజధానిలో రైతులు నెలల తరబడి ఆందోళన చేయాల్సిన పరిస్థితులా? 13 నెలలపాటు పోరాడినా ఫలితం ఏమైనా ఉన్నదా? ఒక్క సమస్యా పరిష్కారం కాలేదు. కేంద్రం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. దేశప్రజలు, పేదలు, రైతులంటే ఇంత హేళనా? ఇంత నిర్లక్ష్యమా? ఇది పూర్తిగా మారిపోవాలి. రైతులు నాగలి పట్టడమే కాదు.. కదం కూడా తొక్కాలి. ఇకపై రైతులే ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలి. నదీజలాలు సముద్రంలోకి కాదు పంటపొలాలకు, ఇంటింటికీ రావాలె. అందుకోసమే ఈ పోరాటం. ప్రతి ఒక్కరూ కలిసి రావాలె' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్‌తోపాటు,

వివరాలు 2లో..

## నేడు నిజామాబాద్ జిల్లాలో.. మంత్రి కేటీఆర్ పర్యటన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మంత్రి కేటీఆర్ నేడు నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 9 గంటలకు నిజామాబాద్ చేరుకోనున్నారు మంత్రి. కాకతీయ సాండ్ బాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు మంత్రి కేటీఆర్.

వివరాలు 2లో..

## జమున మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు

### సంతాపం తెలిపిన సీఎం కేసీఆర్



హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ జమున మృతికి సీఎం కేసీఆర్ సంతాపం తెలియజేశారు. ఆమె మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు అని పేర్కొన్నారు. తొలి తరం నటిగా వందలాది చిత్రాల్లో నటించి, తెలుగువారి

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్న సీఎం కేసీఆర్



- రేపు ప్రగతి భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించే వ్యూహాన్ని ఖరారు చేయనున్న కేసీఆర్
- గవర్నర్ వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పార్లమెంటు బడ్జెట్-2023 సమావేశాలు ఈ నెల 31న ప్రారంభం కానున్నా యి. ఈ నేపథ్యంలో బీఆర్ ఎస్ పార్టీ అధినేత, తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు ప్రగతి భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్లమెంటులో చర్చించబోయే అంశాలపై, అనుసరించే వ్యూహంపై పార్టీ ఎంపీలకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. వీటితో పాటు కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ నిధులు ఇతర సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అనుసరించాల్సిన

వివరాలు 2లో..

## రాహుల్ పాదయాత్రకు బ్రేక్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు సడెన్ బ్రేక్ పడింది. జమ్మూ కశ్మీర్ లో కొనసాగుతోన్న ఈ యాత్ర భద్రతా కారణాల దృష్ట్యా ఇవాళ రద్దయింది. పాదయాత్రలో భాగంగా రాహుల్ బనిహాల్ టన్నెల్ క్రాస్ అవుతుండగా ఆయన్ని చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే జనాన్ని నియంత్రించాల్సిన స్థానిక పోలీసులు అకస్మాతుగా అదృశ్యమయ్యారు. దీంతో జనసముదాయాన్ని నియంత్రించడంలో లోపాలున్నట్లు గుర్తించిన రాహుల్ సెక్యూరిటీ పాదయాత్రను విరమించుకోవాలని సూచించారు. సెక్యూరిటీ సూచనతో రాహుల్

వివరాలు 2లో..

## మోడీ ఆకాంక్షలను నెరవేర్చాలె



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోడీ వెల్లడించిన ఆకాంక్షలను నెరవేర్చాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 7 లోని మెరీడియన్ స్కూల్లో నిర్వహించిన పరీక్ష పే చర్చలో ఆయన పాల్గొన్నా రు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ వారు చెప్పిన విధంగా నడుచుకోవాలని సూచించారు. దేశ విశిష్టతను చాటేలా అద్భుత వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.

వివరాలు 2లో..



## రేవంత్.. కంటి వెలుగు అద్దాలు పెట్టుకో.. కొడంగల్‌లో అభివృద్ధి కనిపిస్తది

హైదరాబాద్(శుభ తెలంగాణ): రేవంత్.. కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకొని వారు ఇచ్చిన అద్దాలు పెట్టుకొని చూస్తే.. మంత్రి కేటీఆర్ దత్తత తీసుకున్న కొడంగల్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి కనిపిస్తదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో కౌంటర్ ఇచ్చారు. హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా గురువారం బొంరాస్‌పేట, కొడంగల్ మండలాల్లో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై

వివరాలు 2లో..

## తల్లిదండ్రులు పిల్లల్ని ఒత్తిడి చేయొద్దు

- ప్రతిపక్షాల విమర్శలపై విద్యార్థి ప్రశ్న.. 'ఔట్ ఆఫ్ సిలబస్' అన్న మోదీ
- కష్టపడే వాళ్లు, నిజాయతీపరులు.. విమర్శల గురించి పట్టించుకోవాల్సిన పని లేదన్న ప్రధాని
- కోరుకున్నది సాధించేందుకు కృషి చేయాలని సూచన
- విద్యార్థులతో 'పరీక్షా పే చర్చ'



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధాని నరేంద్ర మోదీ 2018 నుంచి 'పరీక్షా పే చర్చ' నిర్వహిస్తున్నారు. పరీక్షలకు ముందు విద్యార్థుల్లో ఒత్తిడి పోగొట్టేందుకు, ఆత్మవి శ్వాసం నింపేందుకు ఉద్దేశించిన కార్యక్రమమిది. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన ఆరో ఎడిషన్ లో ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు మోదీ ఇచ్చిన సమాధానం నవ్వులు పూయించింది. ప్రతిపక్ష పార్టీల నుంచి వచ్చే విమర్శలను ఎలా ఎదుర్కొంటారని ఓ స్టూడెంట్ అడిగాడు. దీంతో 'ఇది ఔట్ ఆఫ్ సిలబస్' అని ప్రధాని చమత్కరించారు. "ఈ ప్రశ్న సిలబస్ లో లేదు. అయితే విమర్శ అనేది..

వివరాలు 2లో..

RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక

# రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష




**కోదాడ,** కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురం కాలనీ 2వ వార్డులోని ఆకృతి స్కూల్లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంని వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో చేపట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే ఈ గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరినీ మునిసిపల్ అధికారులు, సిబ్బంది, ఆర్పీలు, ఎఎన్ఎంలు ఇంటికెళ్లి ఈ కార్యక్రమం దగ్గరకు తీసుకొచ్చి పరీక్షలు చేయించాలి అన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను, ఉచితంగా కళ్ళజోడు, ఇంకా అవసరం అయినా వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని తెలిపారు. కంటి వెలుగు క్యాంప్ జరిగే రోజు వార్డు సిబ్బంది అంతా అక్కడే ఉండి ఏర్పాట్లు చూడాలన్నారు. కోదాడ పట్టణ ప్రజలందరూ తమ వార్డ్ లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వీరితో పాటు వార్డ్ కౌన్సిలర్ దారవత్ కైల స్వామి నాయక్ , వైద్యాధికారులు వేణుగోపాల్ , అశోక్ , బిఆర్ఎస్ నాయకులు బషీరుద్దిన్ , సాధిక్ , గురునాధం , బ్రహ్మం , శ్రీను పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 17వ వార్డులో హాత్ సే హాత్ కార్యక్రమంలో భాగంగా వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మైనార్టీ నాయకులు షేక్ దాదావాలి ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం దాదావలి విశేష కృషి చేస్తున్నారని పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తప్పనిసరిగా రానున్న రోజుల్లో గుర్తింపు ఉంటుందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశామని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. పాలకుల వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని దాదావలి కుటుంబ సభ్యులు శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు.

# బీఆర్ఎస్ ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్న సీఎం కేసీఆర్

- మొదటి పేజీ తరువాయి

వ్యూహా న్ని కూడా ఈ సమావేశంలో ఖరారు చేసే అవకాశం ఉంది. కొంతకాలంగా గవర్నర్, సీఎంకు మధ్య పడటం లేదు. గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ తమిళిసై రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు చేశారు. గవర్నర్ పై రాష్ట్ర మంత్రులు ఎదురుదాడి చేస్తున్నారు. తమిళిసై పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని అంటున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కేసీఆర్ ఎంపీలకు ఎలాంటి సూచనలు చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. కాగా, పార్లమెంట్ బడ్జెట్ సెషన్ రెండు విడతలుగా ఏప్రిల్ 6వ తేదీ వరకు జరగనుంది. ఫిబ్రవరి 14వ తేదీ నుంచి మార్చి 12వ తేదీ వరకు తాత్కాలిక విరామం ఇవ్వనున్నారు. మొత్తం 66 రోజుల పాటు సమావేశాలు ఉంటాయని కేంద్రం తెలిపింది. ఇక కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్ 2023-24 ను ప్రవేశపెట్టనున్నారు.

# మోడీ ఆకాంక్షలను నెరవేర్చాలె

- మొదటి పేజీ తరువాయి

బాగా చదువుకుని దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. ప్రపంచలోనే యూత్ పాపులేషన్ లో భారత్ నంబర్ వన్ స్థానంలో ఉందని.. రానున్న 25 ఏళ్లు దేశాభివృద్ధికి ఎంతో కీలకమన్నారు. భారత్ ను ప్రపంచానికే విశ్వగురు స్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# నేడు నిజామాబాద్ జిల్లాలో.. మంత్రి కేటీఆర్ పర్యటన

- మొదటి పేజీ తరువాయి

అనంతరం ఉదయం 11 గంటలకు రైల్వే అండ్ బ్రిడ్జి ప్రారంభించడంతోపాటు కళాభారతికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మంత్రి రాక సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. పాత కలెక్టరేట్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న కళాభారతికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే రైల్వే కమాన్ వద్ద నూతనంగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభించడంతోపాటు కలెక్టరేట్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

# మరో 2391 పోస్టుల భర్తీకి ఆమోదం.. త్వరత్వరగా నియామక ప్రక్రియ

- మొదటి పేజీ తరువాయి

పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతించింది.రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఒకవైపు, పరీక్షలు, నియాక ప్రక్రియ, ఆర్థిక వాఖ అనుమతులు మరోవైపు చకచకా ముందుకు సాగుతున్నాయి. 80వేల ఉద్యోగ భర్తీ ప్రక్రియ చురుగ్గా పురోగతిలో సాగుతోంది. ఎన్నికల ఏడాది కావడంతో సత్వర ఉద్యోగ భర్తీ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తొమ్మిదినెలల కాలంలో దాదాపు 25 నోటిఫికేషన్లతో ప్రభుత్వం ఉద్యోగ భర్తీ పురోగమనంలో రికార్డు సాధించింది. నిరుద్యోగులకు అండగా నిలుస్తూ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యతనిస్తోంది. నెలకు సఘటున 3 ప్రకటనల చొప్పున వెలువరిస్తోంది. టీఎస్‌పీఎస్సీ ఇప్పటికే 80శాతం భర్తీ ప్రక్రియ పూర్తిచేయగా, మిగతా నియామక సంస్థలు అంతే వేగంగా నోటిఫికేషన్ల జారీతో వేగం పెంచాయి. గ్రూప్-4 9168 పోస్టులతోపాటు, గ్రూప్-1 పోస్టులకు సంబంధించి అర్హుల జాబితా వెల్లడించారు.

# కేంద్ర ప్రభుత్వానికి రైతులంటే మజాకా?

- మొదటి పేజీ తరువాయి

పలువురు మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు శుక్రవారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. ఏండ్లుగా దేశాన్ని ఏలుతున్న పార్టీలు చేసిన అభివృద్ధి ఏమీలేదని మండిపడ్డారు. దేశంలో పొడచూపుతున్న విభజన రాజకీయాలపై ధ్వజమెత్తారు. దేశం 75 ఏండ్ల స్వాతంత్ర్య మహోత్సవాలను నిర్వహించుకుంటున్నదని, ఇప్పటికే రెండు తరాలు గడిచిపోగా, మూడో తరం కొనసాగుతున్నదని సీఎం కేసీఆర్ వివరించారు. మనతోపాటు, మన తరువాత స్వాతంత్ర్యం పొందిన దేశాలు నేడు ఎక్కడున్నాయి? మన దేశం ఎక్కడున్నదని ప్రశ్నించారు. అమెరికా, చైనాతోపాటు ప్రపంచంలో ఏ దేశానికీ లేనివిధంగా అపూర్వమైన సహజసంపద, సాగుభూమి భారత్‌కు ఉన్నదని కేసీఆర్ పునరుద్ఘాటించారు. మన దేశం నుంచి యువత అమెరికాకు ఎందుకు క్యూ కడుతున్నదని ప్రశ్నించారు? 'పిల్లలు అక్కడ అమెరికా గ్రీన్‌కార్డు పొందితే ఇక్కడ తల్లిదండ్రులు దావత్ చేసుకుంటున్నారు. ఇది దేనికి సంకేతం. మనం ఎక్కడ ఉన్నాం' అని ఆవేదన వ్యక్తంచేశారు. అదొక్కటి చాలు దేశంలో ఏమి జరుగుతున్నదో, దేశ ప్రజలు ఎంత వంచనకు గురవుతున్నారో అర్థం చేసుకోవడానికి అని పేర్కొన్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతం కనీసం తాగునీళ్లు, సాగునీళ్లు, కరెంటు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నదని ధ్వజమెత్తారు. ఎందరో ముఖ్యమంత్రులు, ప్రధానులు, ఎన్నో ప్రభుత్వాలు మారిపోయినా రైతుల కష్టాలను తీర్చలేదని విమర్శించారు. అందుకు కారణాలు ఏమిటనేది ఆలోచించాలని పిలుపునిచ్చారు.

**దేశం లక్ష్యాన్ని కోల్పోవడం వల్లే..**

'ప్రజలను వంచించాలే.. భ్రమలు కల్పించాలే.. ఎన్నికల్లో గెలవాలే..' ఇదీ భారత రాజకీయాల తీరు అని సీఎం కేసీఆర్ ఎద్దేవా చేశారు. ఆ పరిస్థితి మారాలని, ఎన్నికల్లో గెలవాల్సింది నాయకులు కాదని, ప్రజలని, అప్పుడే అసలైన ప్రజాస్వామ్యమని వివరించారు. నేడు అనేక పార్టీలు జిమ్మిక్కులు, అసంబద్ధ వాగ్దానాలు, ఉపన్యాసాలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు. మన దేశానికి ఒక లక్ష్యమంటూ ఉన్నదా? అనే ప్రశ్న ఎప్పటి నుంచో తన మనసులో మెదులుతున్నదని, ఖమ్మం సభలో అదే అడిగానని గుర్తు చేశారు. దేశం తన లక్ష్యాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల్లో ఏదైనా చేసి గెలవడం, కులం, జాతి, ధర్మం పేరిట ప్రజలను, సమాజాన్ని విభజిస్తూ ఎన్నికల్లో గెలవడమే పార్టీల పరమావధిగా మారిందని మండిపడ్డారు. దేశాన్ని అభివృద్ధి చేయాలి, ప్రజలకు సేవల చేయాలన్న సోయి ఎవరికీ లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహానది నుంచి ఒడిశా 30% కంటే ఎక్కువ జలాలను వినియోగించుకోవడం లేదని, గత 50 ఏండ్లుగా మిగిలిన నీళ్లు ఏటా సముద్రంలో కలుస్తున్నాయని, బ్రాహ్మణి, వైతరణి ఇంకా అనేక నదుల పరిస్థితి కూడా ఇదేనని వివరించారు. ఆ నదీ జలాలు ఎందుకు పంటపొలాలకు పారడం లేదని, ప్రజల దాహం తీర్చడం లేదని, తాగునీటికి ఒడిశా కష్టాలు పడాల్సిందేనా? అని నిలదీశారు. 75 ఏండ్లుగా ఎన్నో హామీలు, ఉపన్యాసాలు ఇస్తున్న పెద్దపెద్ద నేతలు కనీసం తాగునీటిని కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

**నాగలి పట్టడమే కాదు కదం తొక్కాలి**

తాగునీళ్లు ఇవ్వరు. కరెంటు ఇవ్వరు. సాగునీరు ఇవ్వరు.. కానీ, దశాబ్దాలుగా ఉపన్యాసాలు ఇస్తున్నారని కేంద్ర ప్రభుత్వాల పనితీరుపై సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. దేశ రాజధానిలో రైతులు నెలల తరబడి ఆందోళన చేయాల్సిన పరిస్థితులా? అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 13 నెలలపాటు పోరాడినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. రైతులు అడిగిన ఒక్కదానికీ జవాబు లేదని, ఒక్క సమస్యా పరిష్కారం కాలేదని మండిపడ్డారు. ఇప్పటివరకు కేంద్రం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, దేశప్రజలను, పేదలను అంత చులకనగా చూస్తారా? రైతులంటే అంత హేళనా? అని సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి పాలన పూర్తిగా మారిపోవాలని, అందుకోసమే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అని నినదిస్తున్నామని స్పష్టంచేశారు. రైతులు నాగలి పట్టడమేకాకుండా, కదం తొక్కాలని, రాబోయే ఎన్నికల్లో ఇదే తమ నినాదమని చెప్పారు. ఇప్పటివరకు రైతులు ఎంతోమందిని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రులు, ప్రధానులను చేశారని, కానీ ఇకపై రైతులే ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలని ఆకాంక్షించారు. నదీజలాలు సముద్రానికి కాకుండా పంటపొలాలకు, ఇంటింటికీ రావాలని ఉద్ఘాటించారు.

**డబ్బులు కాదు.. చేయాలనే తపన ఉండాలె..**

దేశంలో అన్ని రాష్ట్రాల మాదిరిగానే ఎనిమిదేండ్ల క్రితం తెలంగాణ కూడా అనేక విధాలుగా అరిగోస పడ్డదని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. విద్యుత్తు, తాగు, సాగునీటి కోసం తండ్లాడిందని, రాష్ట్ర ఏర్పాటు తరువాత వాటన్నింటికీ పరిష్కారం చూపెట్టామని వివరించారు. ఆదివాసీ, బంజారా, పేదలు, ధనవంతులు అనే తేడా లేకుండా ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన తాగునీటిని నల్లాల ద్వారా అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో సాధ్యమైంది, ఒడిశా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికీ రైతుల ఆత్మహత్యలు మహారాష్ట్రలోనే అత్యధికంగా చోటుచేసుకుంటున్నాయని చెప్పుకోవడమంటే సిగ్గుతో తలదించుకోవాలని మండిపడ్డారు. తెలంగాణలో అమలుచేస్తున్న వినూత్న పథకాల ఫలితంగా రాష్ట్రంలో ఆత్మహత్యలు తగ్గిపోయాయని వివరించారు. మహబూబ్‌నగర్ నుంచి వలసలు పోయినోళ్లు నేడు వాపస్ వచ్చారని, తెలంగాణ రైతులు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఇది మహారాష్ట్ర, ఒడిశాలో ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. ఇది డబ్బులతో ముడిపడినది కాదని, చేయాలనే తపనతో ముడిపడినదని స్పష్టంచేశారు.

**అంతిమ విజయం మనదే..**

ఎన్నికల్లో ప్రజలు గెలిచే సంప్రదాయాన్ని పాదుకొల్పాలనే మహత్తర ఆశయంతో, దేశాన్ని గుణాత్మక అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతోనే బీఆర్ఎస్‌ను ఏర్పాటుచేశామని సీఎం కేసీఆర్ నొక్కిచెప్పారు. అందులో కచ్చితంగా విజయం సాధిస్తామని సంపూర్ణ విశ్వాసం వ్యక్తంచేశారు. వాళ్ల దగ్గర పైసలు, బలగం, కుట్రలున్నాయని, కానీ ధర్మం తమ వైపు ఉన్నదని, న్యాయం అడుగుతున్నామని, మానవ శ్రేయస్సు కోసం, హక్కుల కోసం పోరాడుతున్నామని అంతిమ విజయం తమదేనని ఉద్ఘాటించారు. హక్కులను అడిగినప్పుడు ఇవ్వ కుంటే లాక్కోవాలె పోరాడి సాధించుకోవాలని అలా కానప్పుడు వారినే లాగిపడేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో మున్ముందు చాలా కష్టపడాల్సి ఉంటుందని, దేశంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు.

**ఒడిశాలో ప్లాంట్లు ఉన్నా.. కరెంటు కోతలు ఎందుకు?**

ఒడిశాలో పెద్ద పెద్ద, నాణ్యమైన విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఉన్నా కరెంటు కోతలు ఎందుకు ఉంటున్నాయని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. ప్రజల గురించి ప్రభుత్వాలు ఆలోచించకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో 4 లక్షల మెగావాట్లకుపైగా స్థాపిత విద్యుత్తు సామర్థ్యం ఉన్నప్పటికీ 2.10 లక్షల మెగావాట్లకు మించి వాడుకోలేని స్థితిలో ఉన్నామని చెప్పారు.

# తల్లిదండ్రులు పిల్లల్ని ఒత్తిడి చేయొద్దు

- మొదటి పేజీ తరువాయి

సుసంపన్న ప్రజాస్వామ్యం కోసం జరిగే 'శుద్ధి యజ్ఞం' అని నేను నమ్ముతాను" అని మోదీ బదులిచ్చారు. విమర్శలకు, నిందలకు మధ్య ఉన్న తేడాను కూడా వివరించారు. "మీరు కష్టపడే వారు, నిజాయతీపరులైతే.. విమర్శల గురించి పట్టించుకోవాల్సిన పని లేదు. ఎందుకంటే అవే మీ బలం అవుతాయి. ఆలోచించండి.. విశ్లేషించండి.. పనిచేయండి.. ఆపైన మీరు కోరుకున్నది సాధించేందుకు కృషి చేయండి" అని చెప్పారు. ఈ సందర్భంగా మార్కుల విషయంలో అనవసర ఒత్తిడికి గురికావద్దని, కేవలం లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. సమయ పాలనపైనా స్టూడెంట్లకు ప్రధాని పలు సూచనలు చేశారు. "సమయపాలన కేవలం పరీక్షలకు మాత్రమే కాదు.. రోజు వారీ జీవితంలో కూడా చాలా ముఖ్యం. ఒక్కసారి మీ అమ్మను గమనించండి.. మీ సమయాన్ని సరిగ్గా ఎలా వినియోగించుకోవాలో తెలుస్తుంది" అని చెప్పారు. "కొందరు విద్యార్థులు పరీక్షల్లో చీటింగ్ చేసేందుకు క్రియేటివిటీ ఉపయోగిస్తారు. వారంతా తమ సమయాన్ని, క్రియేటివిటీని మంచి పద్ధతిలో ఉపయోగిస్తే.. గొప్ప విజయాన్ని అందుకుంటారు. జీవితంలో షార్ట్ కట్స్ ను ఎన్నడూ ఎంచుకోవద్దు" అని సూచించారు.

ఈ ఏడాది పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొనేందుకు 38 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. ఇందులో స్టేట్ బోర్డు సిలబస్ ఉన్న విద్యార్థులు 16 లక్షల మందికి పైనే ఉన్నారు.

# రాహుల్ పాదయాత్రకు బ్రేక్

- మొదటి పేజీ తరువాయి

యాత్రను ఆపేసి నైట్ షెల్టర్?కు వెళ్లిపోయారు. దీంతో కశ్మీర్ లోయలో 11 కిలోమీటర్లు సాగాల్సిన రాహుల్ యాత్ర ఒక కిలోమిటర్?కే పరిమితమైంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడగా.. రాహుల్ సైతం అసహనం వ్యక్తం చేశారు. "బనిహాల్ టన్నెల్ దాటిన తర్వాత పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. వారిని వెళ్లిపొమ్మని ఎవరు ఆదేశాలు జారీ చేశారు. ఈ లోపానికి బాధ్యులైన అధికారులు సమాధానం చెప్పాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి" అని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ అన్నారు. భారత్ జోడో యాత్రకు భద్రత కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ జమ్మూ కశ్మీర్ ఇంచార్జ్ రజినీ పాటిల్ విమర్శించారు. రాహుల్ గాంధీ సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అంతకుముందు ఈ యాత్రలో నేషనల్ కాన్ఫరెన్స్ నేత, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా పాల్గొన్నారు. భారత్ జోడో యాత్ర లక్ష్యం రాహుల్ ఇమేజ్ పెంచుకోవడం కోసం కాదని.. దేశంలోని పరిస్థితిని మార్చడానికని ఒమర్ అబ్దుల్లా చెప్పారు. అందుకే ఈ యాత్రలో పాల్గొన్నట్లు స్పష్టం చేశారు.

# డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం

హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్టు డీజీపీ అంజనీకుమార్ తెలిపారు. యువత వినాశనానికి కారణమయ్యే మాదకద్రవ్యాల అక్రమ రవాణాను తెలంగాణ పోలీసులు సమర్థవంగా అడ్డుకుంటున్నారని అభినందించారు. శుక్రవారం సీఐడీ అడిషనల్ డీజీ మహేశ్‌భగవత్ ఆధ్వర్యంలో ఎన్డీపీఎస్ చట్టం, దర్యాప్తు ప్రక్రియపై రాష్ట్రంలోని నార్కోటిక్ పోలీసు అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ.. నార్కోటిక్స్ డ్రగ్స్, సైకోట్రోపిక్స్ చట్టాన్ని అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా ఉన్నదని చెప్పారు. గొలుసుకట్టుగా సాగే మాదక ద్రవ్యాల పంపిణీని అరికట్టడానికి ఆధునిక, శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేయాలని సూచించారు. 2022లో మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్న 1,278 మందిపై కేసులు నమోదు చేసి, వీరిలో 218 మందిపై పీడీయాక్టు నమోదు చేశామని వివరించారు. ఈ మూడేండ్లలో మొత్తం 416 మందిపై పీడీ యాక్టు నమోదుచేసినట్టు వెల్లడించారు. గత మూడేండ్లలో 7,498 మందిని అరెస్ట్ చేశామని, 89,718 కిలోల గంజాయి, 711 కిలోల ఇతర డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అడిషనల్ డీజీ మహేశ్‌భగవత్ మాట్లాడుతూ.. తెలంగాణ పోలీస్‌శాఖ ఇప్పటికే మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నదని, అక్రమారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. కార్యక్రమంలో ఏ రంగదాస్, డాక్టర్ వెంకన్న, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్.. భారీగా పొగమంచు కురిసే అవకాశం

- మొదటి పేజీ తరువాయి

కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది. ఈ మేరకు హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ అయంది. నగరంలో పొగ మంచు కురువనుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సికింద్రాబాద్, ఎల్బీనగర్, చార్మినార్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి జోన్లలో చలి ప్రభావం ఎక్కువగా ఉండ నుందని తెలిపింది. విపరీతంగా మంచు కురిసే అవకాశం ఉన్నందున వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో వాహనాలతో బయట సంచరించొద్దని హెచ్చరించింది. ఆస్తమా, సైనసైటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఉన్న వారు బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచించింది. గడిచిన 24 గంటల్లో ఆదిలాబాద్‌లో 12 డిగ్రీలు, భద్రాచలంలో 18.5 డిగ్రీలు, హకీంపేటలో 15.2 డిగ్రీలు, హన్మకొండలో 16.5డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 17.1 డిగ్రీలు, మెదక్‌లో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 16.8 డిగ్రీలు, రామగుండంలో 14.6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# జమున మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు

- మొదటి పేజీ తరువాయి

అభిమాన తారగా వెలుగొందిన జమున జ్ఞాపకాలను సీఎం స్మరించుకొన్నారు. తెలుగు, తమిళం, కన్నడంలోనే కాకుండా హిందీ సినిమాల్లోనూ నటించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. జమున పార్లమెంట్ సభ్యురాలిగా ప్రజాసేవ చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఆమె కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంతాపం ప్రకటించారు.

**మంత్రులు, ప్రముఖుల సంతాపం**

జమున మృతికి మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు టీఎస్ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ సంతాపం తెలిపారు. ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్, సీఎం జగన్, టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబునాయుడు, సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# రేవంత్.. కంటి వెలుగు అద్దాలు పెట్టుకో.. కొడంగల్‌లో అభివృద్ధి కనిపిస్తది

- మొదటి పేజీ తరువాయి

రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధిపై చర్చకు రమ్మంటే రాకుండా లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదని, పీసీసీ హోదాలో అలా మాట్లాడడం సమంజసం కాదని విమర్శించారు. తాను చేసిన అభివృద్ధి కొడంగల్ ప్రజలకు తెలుసని పట్నం పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్ర కాదుగదా.. మోకాళ్లపై యాత్ర చేసినా కాంగ్రెస్ గెలువదని ఎమ్మెల్యే అన్నారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌పై మరోసారి విమర్శలు చేస్తే కొడంగల్‌లో అడుగు పెట్టనివ్వబోమని హెచ్చరించారు.

## తాటి చెట్టు పైనుంచి జారి పడి గీత కార్మికుడి మృతి




**తొర్రూర్ డివిజన్ :** తనకు ఉపాధి నిచ్చిన తాటి చెట్టే ఉరి స్తంభమైంది.... అది ఎక్కడానికి ఉపయోగించే మోకే ఉరితాడవుతోందని ఆ గీత కార్మికుడు ఏనాడు అనుకోలేదు. మోకుజారి కిందపడి గీతా కార్మికుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన గురువారం రాత్రి మండల పరిధిలో చోటుచేసుకుంది.
స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన కొరివి ఎల్లయ్య (48) గీతా వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నాడు.రోజువారి లాగానే కల్లు తీసేందుకు చెట్టు ఎక్కాడు. తాటి చెట్టుపై కల్లు సేకరించి తిరిగి కిందికి దిగుతున్న క్రమంలో మోకు జారింది.తాటి చెట్టు పైనుంచి జారి పడిన గీత కార్మికుడు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు.సాయంత్రం తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లిన అతను రాత్రి 10 వరకు తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో స్థానికులు, కుటుంబ సభ్యులు వెతికారు.పెద్ద మంగ్యా తండా శివారు లోని తాటిచెట్టు వద్ద విగత జీవిగా పడి ఉన్నాడు. అతనికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.మృతుడి కుమారుడు సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## అంగన్వాడీల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

- తొర్రూరు ఐసిడిఎస్ ఆఫీసు ముందు అంగన్వాడీల ధర్నా



**తొర్రూర్ డివిజన్ :** ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో తొర్రూరు ఐసిడిఎస్ ఆఫీస్ ముందు శుక్రవారం అంగన్వాడి టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ తొర్రూరు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పసుల స్వరూప మాట్లాడుతూ ఐసిడిఎస్ రక్షణ అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వీటిని పరిష్కరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయని వారు అన్నారు. నూతన విద్యా విధానం ద్వారా ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసి, పేద ప్రజలతోపాటు అంగన్వాడీ ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత ప్రమాదకరమైన నిర్ణయాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం లేదని, పైగా రాష్ట్రంలో వేగవంతంగా అమలు చేయాలని చూస్తుందని, రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదని, పర్మినెంట్ కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత లాంటి సౌకర్యాలు కల్పించలేదని, సంవత్సరాల తరబడి టిఏడిఏలు ఇతర బిల్స్ చెల్లించడం లేదని ఆరోపించారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రావిటీ రాష్ట్రంలో చెల్లించడం లేదని, అనేక సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే మార్చిలో మూడు రోజుల సమ్మె తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించి ఈ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల నాయకులు సుకన్య, శారద, పద్మారాణి, పెద్ద వంగర మండల నాయకులు సంధ్యారాణి,సరళ,రాజేశ్వరి, నెల్లికుదురు మండల నాయకులు వీరలక్ష్మి, మంగి,సరస్వతి, సరోజన, రాజేశ్వరి, రమాదేవి, ఉమారాణి వెంకటలక్ష్మి,లతో పాటు ఝాన్సీ , యాక లక్ష్మి, విజయ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ" శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ & RWS శాఖ మంత్రి గారి ఆహ్వానం మేరకు






**తొర్రూర్ డివిజన్ :** ఈరోజు పర్వతగిరి మండల కేంద్రంలో చారిత్రిక పర్వతల శివాలయం పునః ప్రతిష్ట కార్యక్రమం పూజలో భాగంగా మహబూబాబాద్ %వీూ డదీ=ూ% జిల్లా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి మాలోత్ కవిత గారితో కలిసి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన పెద్దవంగర ఈదురు రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, మరియు పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ..
ఈ కార్యక్రమంలో వైస్ బొమ్మెరాబోయిన కల్పనరాజు, ల ఫోరమ్ అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, సభ్యులు బానోత్ రవీందర్, ఈరెంటి అనురాధ శ్రీనివాస్, ఎర్ర సభిత వెంకన్న, బానోత్ విజయ సోమన్న,కోరిపల్లి సర్పంచ్ గాజుల శోభా, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, మండల విద్యార్థి సెల్ అధ్యక్షులు పానుగోత్ ప్రదీప్, . తండా పార్టీ అధ్యక్షులు అంగోత్ సీత నాయక్,పార్టీ శ్రేణులు మరియు ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్..

**(శుభ తెలంగాణ కీసర/దమ్మాయిగూడ/జనవరి27)** మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ట్రాఫిక్ సిఐ. నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో దమ్మాయిగూడ చౌరస్తా పరిధిలో, స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వివిధ వాహనాలను చెక్ చేయడం జరిగింది మరియు ఓవర్ స్పీడ్ వెహికల్స్ మరియు త్రిబుల్ రైడింగ్ తదితర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. మరియు జరిమానాలను విధించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ నాగరాజు రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ బాలకృష్ణ, జహార్ నగర్ పిఎస్ ఎస్ఐ అనిల్ కుమార్ ,ట్రాఫిక్ ఏ ఎస్ ఐ రామ్మోహన్ ,ట్రాఫిక్ కానిస్టేబుల్ శంకర రెడ్డి ,మరియు జహార్ నగర్



పిఎస్ హెడ్ కానిస్టేబుల్ నరేందర్ గౌడ్. తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పోడు భూములకు తక్షణమే పట్టాలు అందించాలి.

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఎల్ హెచ్ పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. మండల అధ్యక్షుడు చందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగు లోతు.భీమా నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ గూడూరు మం డలంలో 1/70 చట్టం, పిసా చట్టం అమలులో వున్నప్పటికీ ఇక్కడి అధికారులు, తాసిల్దార్ కొంతమంది దళారులకు సహకరిస్తున్నారని, రియల్ ఎస్టేట్ నడుస్తున్న, బహుళ అ ంతస్తులు అనుమతి లేకుండానే నిర్మిస్తున్న పట్టి ంచుకోవడంలేదని అన్నారు.వన్ ఆఫ్ సెవెంటీ చట్టం ఉన్న గజ ం భూమి గిరిజనేతరులు 60,000,మరియు 70,000 అమ్ము తున్న పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని, లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది.అనుమతి లేకుండానే ఫంక్షన్ హాల్లో అంతస్తుల బిల్డింగులు నిర్మిస్తున్నారని, మామూలుకు ఆశ పడుతున్న అధికారులపై స మగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, లేనిచో త్వం లోనే పెద్ద గూడూరు నుండి మానుకోట కలెక్టరేట్ వరకు భారీ పాదయాత్ర చేస్తామని తెలిపారు. లంబాడి హక్కుల పోరా ట సమితి మహబూబాద్ జిల్లా మూడవ మహాసభలు కొ రివి మండల కేంద్రంలో ఫిబ్రవరి 5వ తేదీన నిర్వ హిసు న్నామని భారీగా గిరిజనులు తరలిరావాలని పిలు పుని చ్చారు.తండాలను గ్రామపంచాయతీలుగా పోరాడి సాధిం చుకున్నామని, అదేవిధంగా తండాల అభివృద్ధికి కోటి రూపా యలు నిధుల కోసం రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తిం చాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, బయ్యారం ఉక్కు పరిశ్రమను నిర్మించాలని మానుకోట జిల్లా కేంద్రంలో స్థాపించాలని గిరిజన యూనివర్సిటీని నిర్మించాలని డిమాండ్ చేశా రు.

# పనితీరుతోనే గుర్తింపు

**తొర్రూర్ డివిజన్ :** పనితీరుతోనే గుర్తింపు లభిస్తుందని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పసునూరి వనజ తెలిపారు. తాజాగా ఉత్తమ ప్రిన్సిపాల్ గా ఎంపికై జిల్లా కలెక్టర్ నుంచి పురస్కారమందుకున్న మైనారిటీ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ పసునూరి వనజను శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు.
శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.
విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడం, విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో రాణించేలా ప్రోత్సహించడం, మౌలిక సౌకర్యాల కల్పన , పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ తదితర అంశాల నేపథ్యంలో ప్రిన్సిపాల్ వనజకు జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్ పురస్కారం దక్కింది.
జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా బెస్ట్ ప్రిన్సిపాల్ పురస్కారం అందుకోవడం పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.



**ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....**
ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, మైనారిటీ బాలికల గురుకులాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి, విద్యార్థులను ప్రగతి పథంలో తీసుకెళ్లడానికి ఈ పురస్కారం దోహదపడుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ,భోధనేతర సిబ్బంది అందరి సహకారంతోనే పురస్కారం దక్కినట్లు తెలిపారు.

## పోస్టల్ ఖాతాలో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు



**తొర్రూర్ డివిజన్ :** తపాల శాఖలోని అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు భారీగా పెరిగాయని తపాలా శాఖ తొర్రూరు సబ్ డివిజన్ ఇన్ స్పెక్టర్ పోస్ట్స్ లావురి సైదా తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని పొదుపు పథకాల్లో భాగ స్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.భారత ప్రభుత్వం ప్రతి మూడు నెలలకోసారి పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు సవరిస్తూ ఉంటుందని, ఇందులో భాగంగా జనవరి1- 2023 నుంచి పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు భారీగా పెంచిందని, వాటికి సంబంధించిన వివిధ స్కీములు వడ్డీ రేట్ల వివరాలను వెల్లడించినట్లు తెలిపారు.సేవింగ్స్ అకౌంట్ 4.0 శాతం, రికరింగ్ డిపాజిట్ అకౌంట్ 5.8 శాతం, టైం డిపాజిట్ అకౌంట్ సంవత్సరానికి 6.6 శాతం, 2 సంవత్సరాలకు 6.8 శాతం,3వ సంవత్సరానికి 6.9శాతం,5 సంవత్సరానికి 7.0 శాతం,ప్రతి నెల ఆదాయం స్కీం అకౌంట్లో 7.1 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్కు 7.0 శాతం, కిసాన్ వికాస్ ఖాతాకు 7.2 శాతం, సీనియర్ సిటిజెన్ అకౌంట్కు 8.0 శాతం, సుకన్య సమృద్ధి అకౌంట్కు 7.6 శాతం, పీపీఎఫ్ అకౌంట్కు 7.1 శాతం,వడ్డీ లభిస్తుందన్నారు.
గ్రామీణ తపాల జీవిత భీమా తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ లభిస్తుందని,ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.

## విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన తహశీల్దార్.



- విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నా:తహశీల్దార్.
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన గూడూరు తహశీల్దార్

**మహబూబాబాద్ :** గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో గూడూరు మండలం మామిడి తాసిల్దార్ అశోక్ కుమార్ తనిఖీ చేశారు.74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కస్తూరిబా గాంధీ బాలికలు దింసా నృత్యంలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి, ఇంకా చదువులో కూడా ముందు ఉండాలి, జనరల్ స్టడీస్ లో కూడా ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు తాసిల్దార్ అశోక్ కుమార్ సూచనలు ఇవ్వడం జరిగింది. కస్తూరిబా ఏవో వసంత కు గురుకుల సమస్యలు ఇంకేమైనా ఉన్నాయ అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎమ్మార్వో గారితో కరెంటు సమస్య నీటి సమస్య మాకు ఉన్నదని వసంత తాసిల్దార్ కు తెలియపరచడం జరిగింది. అన్ని సమస్యలు బడ్జెట్ రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తామని తాసిల్దార్ హామీ ఇవ్వడం జరిగింది. పిల్లలతో వర్కర్లు గాని ఉపాధ్యాయులు గాని ఏ విధంగా ఉండాలి అనే కోణంలో సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని కలిసి భోజనం చేశారు. నూతన కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన గణతంత్ర వేడుకలలో గూడూరు మండల తరపున కస్తూరిబా విద్యార్థులు ప్రథమ బహుమతి పొందడం అనేది చాలా గర్వకారణంగా భావిస్తున్నానని గూడూరు మండల తాసిల్దార్ అశోక్ కుమార్ ఆనంద వ్యక్తం చేశారు. ఇట్లాగే పట్టుదలతో ముందుకు నడవాలని ప్రతి కార్యక్రమంలో కూడా విద్యార్థులు ముందుండి రాణించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకయ్య, ముత్యం శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి తైక్వాండో లో ప్రతిభ కనబర్చిన చిన్నారిని అభినందించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు...




**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లికి చెందిన సంతోష్ కుమార్తె చిన్నారి వర్షని ఇటీవల చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబర్చి కాంస్య పథకాన్ని సాధించింది. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని వర్షని, కోచ్ భార్గవ్ లు మర్యాదర్వకంగా కలువగా మెడల్ ను చిన్నారికి అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపాలని ఆకాంక్షించారు.

## మానవత్వంతో రక్తదానం చేద్దాం - ప్రాణాలను కాపాడుదాం

సురక్ష సేవా సంఘం



**ఎల్బీనగర్ :** మహిళా శాస్త్రచికిత్సకు ఆపద సమయంలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన సురక్ష రక్తానిధి హైదర్గూడా అపోలో ఆసుపత్రిలో ఎం.భాగ్యలక్ష్మి అనే మహిళకి ఏ ప్లస్ బ్లడ్ కావాలని విజ్ఞప్తి మేరకు సురక్ష సేవా సంఘం అనుబంధ సమస్త అయినా సురక్ష నిధి వెంటనే సంప్రదించి రక్తదాత కార్తీక్ సహాయంతో హైదర్గూడా లోని అపోలో ఆసుపత్రికి చేరుకొని రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేద్దాం - ప్రాణాలను కాపాడుకుందాం అని తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ వీరబాబు



**ఎల్బీనగర్ :** హయత్ నగర్ కానిస్టేబుల్ వీరబాబు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో తాను చేసిన సేవలకుగాను 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం రోజున ఉత్తమ కానిస్టేబుల్ అవార్డును రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఐఏఎస్, చేతుల మీదుగా అందజేశారు. కలెక్టర్, రాచకొండ సిపి లకు కానిస్టేబుల్ వీరబాబు ధన్యవాదాలు తెలిపారు.శాంతిభద్రతలు కాపాడుతానని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

# చారిత్రక పర్వతగిరి శివాలయంలో రెండో రోజు ఘనంగా పునఃప్రతిష్ట పూజలు


- పర్వతాల శివుడిని దర్శించుకున్న వివిధ ప్రాంతాలు, వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి తరలి వచ్చిన 30 వేల మంది భక్తులు
- పాలకుర్తి నియోజకవర్గం నుంచి ప్రత్యేకంగా తరలి వచ్చిన వేలాది మంది ప్రజలు
- భక్తులకు విందు భోజనాలు, మహా అన్నదానాలు పెట్టి... ఆతిథ్యమిచ్చిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే ఆరూరి రమేశ్
- 2వ రోజు కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు, కలెక్టర్లు, అధికారులు
- మహా లింగార్చన, పంచామృత అభిషేకంలో పాల్గొన్న మంత్రి దయాకర్ రావు దంపతులు, గ్రామస్తులు
- ప్రకృతి రమణీయ శివాలయాన్ని పలుసార్లు దర్శించుకొన్న మంత్రి ఎర్రబెల్లి
- భక్తులకు అందుబాటులో 2 బోట్లు
- శివాలయ పర్వతం కింద ఉన్న రిజర్వాయర్ లో భక్తులతో కలిసి బోటింగ్ చేసిన మంత్రి దయాకర్ రావు
- సాయంత్రం పూట భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆటా, పాటలతో హంగామా చేసిన సినీ గాయని మధుప్రియ బృందం
- సంప్రదాయ నృత్యాలతో అలరించిన చిన్నారి కళాకారులు
- రేపు ఉదయం పూజలతో పర్వతాల శివుడి పున: ప్రతిష్ఠాపన
- ఈ కార్యక్రమానికి హాజరు కానున్న మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, హరీశ్ రావు, ఎమ్మెల్యే రమేశ్, పలువురు ప్రముఖులు
- పరవశించి పోతున్న పర్వతగిరి


తొర్రూర్ డివిజన్ :
నాటి కాకతీయుల కళా వైభవ వారసత్వంతో, చారిత్రక ప్రాశస్త్యంతో విలసిల్లిన వరంగల్ జిల్లా పర్వతగిరి పర్వతాల శివుడి పున: ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు మహా లింగార్చన, పంచామృత అభిషేకంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు - ఉషా దయాకర్ రావు దంపతులు, గ్రామస్తులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పర్వతగిరి చుట్టుముట్టు గ్రామాలు, పక్క నియోజకవర్గాలు పాలకుర్తి, నర్సంపేట, వరంగల్, హైదరాబాద్ వంటి పలు ప్రాంతాలకు చెందిన దాదాపు 30 వేల మంది భక్తులు 2వ రోజు ఉత్సవాలలో పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు కూడా దర్శించుకున్నారు.

పర్వతాల శివుడిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు









పర్వతాల శివుడిని దర్శించుకున్న వాళ్ళల్లో...మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర విద్యుత్ సంస్థల %జఎం% ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ములుగు %ఓజూ% చైర్మన్ కుసుమ జగదీశ్, ఎంపీ మలోత్ కవిత,
ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,
ఆర్ అండ్ బి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అలాగే, ములుగు, జనగామ కలెక్టర్లు కృష్ణ ఆదిత్య, శివ లింగయ్య, మాజీ ఎంపీ నందమూరి హరికృష్ణ కూతురు సుహాసిని తదితరులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

మంత్రి, ఎమ్మెల్యేల మహా అన్నదానాలు
భక్తులకు విందు భోజనాలు, మహా అన్నదానాలు పెట్టి... మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఆతిథ్యమిచ్చినారు. దగ్గర ఉండి మరి మంత్రి, ఎమ్మెల్యేలు అతిథులకు వడ్డించారు.

**మంత్రి బోటింగ్**
మరోవైపు...ప్రకృతి రమణీయ శివాలయాన్ని పలుసార్లు దర్శించుకొన్న మంత్రి ఎర్రబెల్లి. భక్తులకు అందుబాటులో 2 బోట్లు ఉంచారు. శివాలయ పర్వతం కింద ఉన్న రిజర్వాయర్ లో భక్తులతో కలిసి బోటింగ్ చేసిన మంత్రి దయాకర్ రావు అందరినీ పలకరిస్తూ, కలుపుగోలుగా కలియ తిరుగుతూ, సందడి చేశారు.
అలరించిన సినీ గాయని మధు ప్రియ సాంస్కృతిక కార్యక్రమాలు
సాయంత్రం పూట పర్వతం కింద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఆటా, పాటలతో సినీ గాయని మధుప్రియ బృందం హంగామా చేసింది. చిన్నారులు చేసిన సంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**రేపు ఉదయం మెలుకొల్పు పూజలతో పర్వతాల శివుడి పున: ప్రతిష్ఠాపన**
ఈ కార్యక్రమానికి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు- ఉషా దయాకర్ రావు దంపతులు, హరీశ్ రావు, ఎమ్మెల్యే రమేశ్, పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. బిరేపు అనగా 28వ తేదీ, శనివారం ఉదయం మళ్లీ మేలుకొలుపుతో ప్రారంభమయ్యే పరమశివుని పూజా కార్యక్రమాల్లో మంత్రి హరీష్ రావుగారు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

**పరవశించి పోతున్న పర్వతగిరి**
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారి స్వగ్రామం, జన్మస్థానం తెలంగాణ ప్రభుత్వంలో పున: వైభవాన్ని సంతరించుకున్నది. వరంగల్ జిల్లా, పర్వతగిరిలో 800 ఏళ్లనాటి పర్వతాల శివాలయం స్థానిక ఎర్రబెల్లి రామ్మోహన్ రావుగారి చొరవతో, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుగారి ప్రోత్సాహంతో పున: ప్రతిష్ట చేసుకుంటోంది. శివ నామ స్మరణతో పర్వత గిరి ప్రాంతం పరవశించి పోతున్నది. ఈ ప్రాంతమంతా పండుగ చేసుకుంటున్నది.

## శ్రీవారి కల్యాణ మహోత్సవానికి హాజరైన మాజీ డిప్యూటీ సీఎం



పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ గ్రామంలో గల వెంకటేశ్వర్ల గుడి ప్రసిద్ధిగాంచినది ఈ గుడికి సంబంధించిన ప్రతి ఏటా శ్రీవారి కల్యాణం చేస్తూ జాతర జరిపించడం జరుగుతుంది.శ్రీవారి కల్యాణానికి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి,మల్లారెడ్డి,అంజయ్య,ఉప సర్పంచ్ దుర్గారెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్ మరియు సాజిద్,విటల్,నాగేష్ సుధాకర్,నంది కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతు నిరుద్యోగి ఆత్మహత్య

**ఎల్బీనగర్ :** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తొర్రూరు రాజీవ్ గృహకల్ప కాలనీ లో ప్లాట్ నంబర్ 18 బ్లాక్ నంబర్ 28 లో పురలశెట్టి సాయి కృష్ణ(22) తండ్రి శ్రీనివాస్ రావు, అనే యువకుడు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్టు గమనించిన స్థానికులు పోలీసులకు సమాచరమిచ్చారు. అక్కడికి చేరుకున్న హయాత్ నగర్ పోలీసులకు సూసైడ్ నోట్ దొరకడంతో చావుకు కారణమైన విషయాలు గుర్తించడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాయి కృష అనే యువకుడు నగబొట్లపాలెం గ్రామం తాల్లూర్ మండలం ప్రకాశం జిల్లా. దొరికినా సూసైడ్ నోట్ లొ సాయి కృష్ణ జనవరి 26 న తన సొంత ఊరి నుండి బయల్దేరి సాయంత్రనికి తొర్రూరు రాజీవ్ గృహకల్ప కాలనీకి చేరుకొని బ్లాక్ నంబర్ 28, ప్లాట్ నంబర్ 18 లో ఉరివేసుకోవడం జరగింది. గత ఏడాది నుంచి అనారోగ్యంతో బాధపడుతునాని నేను ఏంబీఏ చదివిన ఎం సాధించలేక పోయినా అనీ మనస్థాపం చెంది. చనిపోతున్నా అని నా చావుకు ఎవరు కారణం కారని అమ్మ మామ ఫ్రెండ్స్ అందరూ నన్ను క్షమించాలని నోట్ రాసి చనిపోవడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి బాడీని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించారు.

# మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం(ఏ హెచ్ టి యు)వ్యవస్థీకృత వ్యభిచార ముఠా కేసులో ఇటీవలి అరెస్టులు మరియు సీజ్‌ల చేసిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ :

**అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం కేసులో మరో 8 మంది నిందితులు (ముంబైకి చెందిన ఇద్దరు నిందితులు) అరెస్ట్:-**

- వ్యవస్థీకృత వ్యభిచార ముఠా కేసులో ఇటీవలి అరెస్టులు మరియు సీజ్‌ల కొనసాగింపుగా, సైబరాబాద్ పోలీసుల మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏ హెచ్ టి యు) భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళలను సేకరించడం, వెబ్‌సైట్లలో ప్రకటనలు పోస్ట్ చేయడం, కాల్ ద్వారా కస్టమర్లను సంప్రదించడం వంటి 08 మంది వ్యక్తులను పట్టుకుంది. కేంద్రం మరియు వాట్సాప్ వినియోగదారులకు బాధితులను చేరుకోవడానికి మరియు వివిధ హోటళ్లు, ఓయూ గదులలో వ్యభిచారం చేయడాన్ని సులభతరం చేయడం మరియు ఈ వ్యవస్థీకృత వ్యభిచారం కోసం డబ్బు వసూలు చేయడం.
- అరెస్టయిన మొత్తం నిందితుల సంఖ్య - 08
- నిందితులు పాల్గొన్న మొత్తం కేసుల సంఖ్య - 04
- బాధితులు - పశ్చిమ బెంగాల్, ముంబై, ఢిల్లీ
- ఉపయోగించిన వెబ్‌సైట్‌లు - Skokka.in, Locanto, Vivastreet మొదలైనవి
- కాల్ సెంటర్లు -హైదరాబాద్ నుండి నిర్వహించబడుతున్నాయి
- ప్రధాన కమ్యూనికేషన్ మోడ్ - వాట్సాప్
- వారు ప్రధానంగా పాత కస్టమర్లను లక్ష్యంగా చేసుకుంటారు, బాధితుల ఫోటోగ్రాఫ్‌లను వారి వాట్సాప్‌కు పంపడం ద్వారా మరియు వారిని బ్రోతల్ హౌస్‌లకు ఆహ్వానిస్తారు.
- నిందితులపై నమోదు చేసిన కేసులు :-
- సి ఆర్. నెం. 32/2023 యూ/ ఎస్ 370(ఏ) (2) పిఎస్ గచ్చిబౌలి, సైబరాబాద్ ఐ టి పి చట్టం 1956 యొక్క ఐపీసీ %డ% సెక్షన్ 3,4,5 %డ 6
- సి ఆర్.నెం. 117/2023, యూ/ ఎస్. 370(ఏ)(2) ఐపిసి, పిఎస్ మాదాపూర్ ఐ టి పి చట్టంలోని సెక్షన్ 3,4 %డ 5.
- సి ఆర్.నెం. 1241/2022, యూ/ ఎస్. 370(ఏ)(2) ఐపిసి, పిఎస్ మాదాపూర్ ఐ టి పి చట్టంలోని సెక్షన్ 3,4 %డ 5.
- సి ఆర్.నెం. 108/2023 యూ/ ఎస్ 370 (ఏ) (2) పిఎస్ గచ్చిబౌలి, సైదరాబాద్ ఐటిపి చట్టం 1956 యొక్క ఐపిసి %డ% సెక్షన్ 3,4,5 %డ 6

**నిందితులను పట్టుకోవడం**

- 1. 23-01-2023న ఏ హెచ్ టి యు బృందం ఒక మోహిత్ సత్వాల్ గార్గ్ ఏ రోహన్ ఏ రాకీ ఏ మోహిత్ ఏ కబీర్, సన్నాఫ్ సత్వాల్ గార్గ్, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: పి ఐ టి ఏ ఆర్గనైజర్/ ఫిల్మ్స్‌లో కథా రచయిత, రెసిడెన్షియల్ హౌస్ నెంబర్. 202, మధుకర్ సదన్ అపార్ట్‌మెంట్, తెరగుల్లి, బందర్ రోడ్, బి. హెచ్. డి మసందేవి మందిర్, వెర్సోవా, అంధేరి వెస్ట్, ముంబై, సబర్బన్, మహారాష్ట్ర, పిన్ 400061, %చీ/శీ%. పానిపుట్ గ్రామం, హర్యానా.
- మొదట, ఒక కుల్దీప్ మరియు మోహిత్ లోకాంటో మరియు వివాస్ట్రీట్ వెబ్‌సైట్‌లలో ప్రకటనలను పోస్ట్ చేసారు మరియు కస్టమర్‌లను పట్టుకున్నారు. ఆ తర్వాత కొన్ని రోజులకు వారికి కస్టమర్ బేస్‌ను ఏర్పరుస్తుంది.
- కొన్ని రోజుల తర్వాత అతను కులదీప్‌ను విడిచిపెట్టి పి ఐ టి ఏ వ్యాపారాన్ని ప్రారంభించాడు మరియు కస్టమర్ వాట్సాప్ గ్రూప్‌లలో బాధితుడి చిత్రాలను ప్రసారం చేసి వ్యాపారాన్ని నిర్వహించాడు,
- అందుకున్న డబ్బులో, 30% డబ్బు బాధితుడికి ఇవ్వబడుతుంది మరియు మిగిలిన 70% డబ్బు అతను తీసుకుంటాడు.
- 2020 సంవత్సరం నుండి అతను ముంబైలో ఉంటూ పి ఐ టి ఏ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు, అతను దాదాపు 40 నుండి 50 మంది బాధితులను శారీరకంగా ఉపయోగించుకున్నాడు, సుమారు 300 - 400 మంది బాధితులను వ్యభిచారంలోకి పంపాడు.
- ప్రధానంగా అతను పశ్చిమ బెంగాల్, ముంబై, ఢిల్లీ మరియు బెంగళూరు మొదలైన ప్రాంతాల నుండి బాధితులను సేకరిస్తాడు.
- 2. 24.01-2023న హెచ్ టి యు బృందం జై సాహా ఏ జైఏ రాహుల్ సన్నాఫ్ షయామల్‌సాహా, వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: బ్రోతల్ హౌస్ ఆర్గనైజర్, రెసిడెన్షియల్ ఫ్లాట్ నంబర్ 1703, డిబి ఓజోన్ అపార్ట్‌మెంట్, దషియార్, మీరా రోడ్, మాల్ సమీపంలో , ముంబై, థానే, మహారాష్ట్ర రాష్ట్రం, %చీ/శీ% నుంగి కాలిబార్ల్ గ్రామం, బాటా నగర్, మెహెష్టలా, దక్షిణ 24 పరగణాలు, కోల్‌కతా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం.
- 2018 సంవత్సరంలో అతను ఒక రాహుల్ సహాయంతో వ్యభిచార వ్యాపారాన్ని ప్రారంభించాడు, చెప్పాడు రాహుల్ అతనితో వ్యభిచార వ్యాపార సమూహాలలో చేరాడు.
- బాధితులను సమూహాలుగా ఎంపిక చేసి హైదరాబాద్‌లోని ఎంపిక చేసిన హోటళ్లకు పంపి వ్యాపారం నిర్వహిస్తున్నాడు.
- బాధితులు హోటళ్లలో ఉంటారు, వారి ఫోటోలను అతను వ్యభిచార గ్రూపులు మరియు కస్టమర్ల సమూహాలలో పోస్ట్ చేస్తాడు, దీని కోసం కొంతమంది బ్రోకర్లు కస్టమర్లను సంప్రదించి, కస్టమర్లను హోటళ్లకు పంపి కమీషన్ పొందుతారు, ఈ ప్రక్రియలో డబ్బు 30గా షేర్ చేయబడుతుంది. % బ్రోకర్‌కు, 30% బాధితుడికి మరియు 40 % ఆర్గనైజర్‌కు.
- 2018 సంవత్సరం నుండి అతను ముంబైలో ఉంటూ పి ఐ టి ఏ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు, అతను సుమారు 350 - 450 మంది బాధితులను వ్యభిచారంలోకి పంపాడు.
- అతను పశ్చిమ బెంగాల్, ముంబై, ఢిల్లీ మరియు బెంగళూరు మొదలైన ప్రాంతాల నుండి బాధితులను సేకరిస్తాడు.

3. 23-01-2023న హెచ్ టి యు బృందం జన్వర్ విశాల్ ఏ ప్రీత్ సన్నాఫ్ జన్వర్ గోవింద్ ప్రసాద్, వయస్సు: 33 సంవత్సరాలు, వృత్తి: ఆర్.ఎం.జి ఫ్లెక్స్ ప్యాక్ ఎల్.ఎల్.పి ఘాన్సీబజార్, హైదరాబాద్, రెసిడెన్షియల్ హౌస్ నెంబర్. 14-8-212, చుడీబజార్, బేగంబజార్, నాంపల్లి, హైదరాబాద్, %చీ/శీ% శివాజీ నగర్, పర్భన్ని, మహారాష్ట్ర రాష్ట్రం.

- 2016లో అతను పిటా ఆర్గనైజర్‌గా ఉన్న మెకాని సాయి ఏ లక్కీని కలుసుకున్నాడు మరియు పిటా వ్యాపారం ప్రారంభించాడు మరియు 2017 సంవత్సరంలో కుషాయిగూడ పోలీసులకు పిటా కేసులో పట్టుబడి 12 రోజులు జైలుకు వెళ్లాడు.
- 2018 సంవత్సరంలో మళ్లీ అతను ఎలాంటి భాగస్వామ్యం లేకుండా పి ఐ టి ఏ వ్యాపారాన్ని ప్రారంభించాడు, ఈ సంవత్సరం 2023 వరకు, అతను తన వ్యాపారాన్ని కొనసాగించాడు.
- పార్ట్‌టైమ్‌గా అతను కొత్తూర్‌లోని ఆర్.ఎం. జి ఫ్లెక్సీ ప్యాకింగ్ ఎల్ ఎల్ పి లో హెచ్ ఆర్ వ్యక్తిగా పనిచేస్తున్నాడు మరియు అతను రూ. 43000/-.
- అతను వ్యభిచారం కోసం వెబ్‌సైట్‌లను కూడా నిర్వహిస్తాడు.
- ప్రధానంగా అతను కోల్‌కతా, ముంబై మరియు ఢిల్లీ మొదలైన ప్రాంతాల నుండి బాధితులను సేకరిస్తాడు.
- అతను వ్యభిచారం కోసం దాదాపు 400 - 500 మంది బాధితులను సరఫరా చేశాడు.

4. 24-01-2023న హెచ్ టి యు బృందం మహ్మద్ సోహైల్ అహ్మద్ ఏ సోహైల్ ఏ సాహిల్, సన్నాఫ్ మహమ్మద్ బులంద్ అహ్మద్, వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: పి ఐ టి ఏ ఆర్గనైజర్, రెసిడెన్షియల్ ఫ్లాట్ నెంబర్. 402, జెమ్మెస్ట్ అపార్ట్‌మెంట్స్, గాంధీనగర్, ఉప్పర్‌పల్లి, రాజేంద్రనగర్, %చీ/శీ%. హౌస్ నెంబర్. 2-4-368/4, బాగారెడ్డి పల్లి, జహీరాబాద్, మెదక్ - 502220

? 2019లో అతను ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నాడు మరియు సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు మరియు పి ఐ టి ఏ వ్యాపారాన్ని ఎంచుకున్నాడు, అతను ఆన్‌లైన్‌లో శోధించాడు మరియు Skokka.in వెబ్‌సైట్‌ను కనుగొన్నాడు.

అతను Skokka.in వెబ్‌సైట్‌లో బాధితుల ఫోటోలను పోస్ట్ చేసి వ్యభిచారం నిర్వహిస్తున్నాడు.

- అతను ప్రధానంగా కస్టమర్లను వ్యభిచార గృహాలకు పంపడంపై ఆధారపడి ఉంటాడు మరియు ఆ పనికి కమీషన్ పొందుతాడు.
- ప్రధానంగా అతను ఢిల్లీ, కోకటా మరియు ముంబై మొదలైన ప్రాంతాల నుండి బాధితులను సేకరిస్తాడు.
- అతను వ్యభిచారం కోసం దాదాపు 300 - 350 మంది బాధితులను సరఫరా చేశాడు.

5. 24-01-2023న హెచ్ టి యు బృందం మహమ్మద్ ఖలీల్ ఏ సల్మాన్, సన్నాఫ్ ఎండి నీ పట్టుకున్నారు. అబ్బాస్ అలీ, వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: పి ఐ టి ఏ ఆర్గనైజర్ %డ% జి హెచ్ ఎం సి రెసిడెన్షియల్ సనా హోటల్ పక్కన, హాకీంపేట్, టోలిక్వోకీ, హైదరాబాద్‌లో పని చేస్తున్నారు. (ఆర్గనైజర్),

- అతను 15 సంవత్సరాల క్రితం మెహ్రాజ్ అనే పిటా ఆర్గనైజర్ సహాయంతో పి ఐ టి ఏ వ్యాపారాన్ని ప్రారంభించాడు.
- పదేళ్ల క్రితం పిటా వ్యాపారం చేస్తూ నార్సింగి పోలీసులకు పట్టుబడి ఒక నెల జైలుకు వెళ్లాడు, తర్వాత కొన్ని రోజులు ప్రశాంతంగా ఉన్నాడు.
- ఆ తర్వాత కొన్ని ఆర్థిక అవసరాల కారణంగా అతను మళ్లీ పిటా వ్యాపారాన్ని ప్రారంభించాడు, వెళ్తుండగా గోల్కొండ పోలీసులకు పట్టుబడి 15 రోజుల జైలుకు పంపబడ్డాడు.
- జైలు నుంచి వచ్చిన తర్వాత జీహెచ్ఎంసీలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా చేరి రోడ్లపై వీధిలైట్లు నిర్వహిస్తున్నాడు.
- ప్రత్యామ్నాయంగా అతను తన ఫోన్‌లో దాదాపు 75 పి ఐ టి ఏ సమూహాలను కలిగి ఉన్నాడు మరియు కస్టమర్‌లతో పెద్ద సంఖ్యలో పరిచయాలను కలిగి ఉన్నాడు, అతను వినియోగదారులను వేశ్యాగృహానికి వెళ్లేలా చేస్తాడు మరియు పి ఐ టి ఏ నిర్వాహకుల నుండి కమీషన్ పొందుతాడు.
- అతను ప్రధానంగా ముంబై, పశ్చిమ బెంగాల్ మరియు ఢిల్లీ మొదలైన ప్రాంతాల నుండి బాధితులను సేకరిస్తాడు.
- అతను వ్యభిచారం కోసం దాదాపు 350 - 400 మంది బాధితులకు సరఫరా చేశాడు.

6. 25-01-2023న హెచ్ టి యు బృందం ఒక ముంత శ్రీకాంత్ ఏ శ్రీకాంత్ బాబు ఏ నాని సన్నాఫ్ వెంకటేశ్వర్లు, వయస్సు 29 సంవత్సరాలు, వృత్తి: బ్రోతల్ హౌస్ ఆర్గనైజర్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నంబర్ 401, శ్రీ నిలయం, జాగృతి కాలనీ, రోడ్ నెం. 3, కొండాపూర్, గచ్చిబౌలి, N/o హౌస్ నెంబర్. 1-186, గోపాల నగర్, 2వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, టైమెంత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం

- వ్యభిచార గృహాలను సందర్శించడం మరియు బాధితులతో సరదాగా గడపడంపై అతనికి కోరికలు ఉన్నాయి.
- అతను వేశ్యాగృహం వ్యాపారం మరియు బాధితులను నియమించడం ద్వారా నిర్వహించడం నేర్చుకున్నాడు.
- అతను ఒక బాధితురాలిని శాశ్వతంగా నియమించుకున్నాడు మరియు ఆమెతో లివింగ్ రిలేషన్‌షిప్‌లో ఉన్నాడు మరియు పి ఐ టి ఏ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు.
- బంగ్లాదేశ్ నుండి బాధితులను సేకరించి వారిని హోటళ్లకు పంపి వ్యభిచారం నిర్వహిస్తున్నాడు.
- అతను వ్యాపార నిర్వహణ కోసం 5 ల్యాప్‌టాప్‌లు, 8 స్మార్ట్ ఫోన్‌లు, 2 ట్యాబ్‌లు మరియు 2 కీప్యాడ్ ఫోన్‌లను ఉపయోగిస్తున్నాడు.

7. 25-01-2023న హెచ్ టి యు బృందం ఒక ముల్లా నస్రిన్ డాటర్ ఆఫ్ తాహెర్ అలీ, వయస్సు 26 సంవత్సరాలు, రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 401, శ్రీ నిలయం, జాగృతి కాలనీ, రోడ్ నెం.3, కొండాపూర్, గచ్చిబౌలి, కేరాఫ్ ప్లాట్ నెం. 103, శ్రీ నిలయం, న్యూ వివేకానంద నగర్, వీధి నెం.8, బోరబండ, %చీ/శీ% పశ్చిమ బెంగాల్ రాష్ట్రం,

- ఆమె ప్రాథమికంగా బంగ్లాదేశ్‌కు చెందిన బాధితురాలు మరియు వివిధ పి ఐ టి ఏ నిర్వాహకుల వద్ద సెక్స్ వర్కర్‌గా పనిచేసింది, తర్వాత ఒక శ్రీకాంత్ వ్యభిచార గృహానికి వెళ్లి ఆమెను చూసి ఆమెను శాశ్వతంగా నియమించుకున్నాడు.
- కొన్ని రోజుల తర్వాత ఆమె మరియు శ్రీకాంత్ బంగ్లాదేశ్ నుండి బాధితులను నియమించుకుని వ్యభిచార వ్యాపారాన్ని ప్రారంభించారు.
- ఆమె మరియు శ్రీకాంత్ పి ఐ టి ఏ వ్యాపార నిర్వహణ కోసం 5 ల్యాప్‌టాప్‌లు, 8 స్మార్ట్ ఫోన్‌లు, 2 ట్యాబ్‌లు మరియు 2 కీప్యాడ్ ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు.
- ఆమె తన పేరుతో నకిలీ పశ్చిమ బెంగాల్ ఆధార్ కార్డును సృష్టించింది.

8. 25-01-2023న హెచ్ టి యు బృందం ఒక మెహెదీ దాస్ ఏ మెహెదీ ఖాన్ సన్నాఫ్ నితాయ్ దాస్, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి: బ్రోతల్ హౌస్ ఆర్గనైజర్, రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 401, శ్రీ నిలయం, జాగృతి కాలనీ, రోడ్ నెం. 3, కొండాపూర్, గచ్చిబౌలి N/o కృష్ణపూర్, కుస్మాండి, దక్షిణ్ దినాజ్‌పూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం,

- అతను వ్యభిచార గృహాలలో పికప్ బాయ్‌గా పనిచేశాడు.
- ఆ తర్వాత అతను వ్యభిచార సబ్ ఆర్గనైజర్‌గా పనిచేశాడు, ఇప్పుడు అతను ఒక పి ఐ టి ఏ ఆర్గనైజర్ శ్రీకాంత్‌తో చేరాడు.
- అతను బంగ్లాదేశ్ జాతీయులతో సంబంధాలు కలిగి ఉన్నాడు మరియు బాధితులను అక్కడి నుండి నియమించుకుంటాడు.
- పై నిందితులు మాదాపూర్ మరియు గచ్చిబౌలి పిఎస్‌ల నుండి ఐ టి పి చట్టం కేసులలో ప్రసిద్ధ నిర్వాహకులు మరియు పరారీలో ఉన్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం మహారాష్ట్రలోని ముంబై నగరానికి చెందిన ఇద్దరు నిందితులు 1. మోహిత్ సత్వాల్ గార్గ్ మరియు 2. జై సాహాలను పట్టుకున్నారు.
- వారి నుంచి 31 స్మార్ట్ ఫోన్లు, 4 కీప్యాడ్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు-5, ట్యాబ్‌లు-2, స్వైపింగ్ మెషిన్-1, స్కానర్లు-2, ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, ఇతర బ్యాంకు కార్డులు-25, 1-కార్, 3-బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.
- మానవ అక్రమ రవాణా మరియు వ్యవస్థీకృత వ్యభిచారాన్ని అరికట్టడానికి సైబరాబాద్ పోలీసులు రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్వాహకులను పట్టుకోవడం, ప్రాసిక్యూషన్ మరియు నివారణ ప్రయత్నాలు కొనసాగుతాయి. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వారు స్థానిక పోలీసులను సంప్రదించవచ్చు లేదా డయల్ 100కి తెలియజేయవచ్చు లేదా వాట్సప్ నంబర్ 9490617444కు సందేశం పంపవచ్చు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com